తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
09 ఏప్రిల్ 2026
పేజీలు : 8

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి అవార్డుల పంట

## రాష్ట్ర స్థాయిలో 4 పురస్కారాల కైవసం

**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిన వైద్య బృందానికి అభినందనలు : కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి,ఏప్రిల్ 08(జనంసాక్షి) :**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వైద్య విధాన పరిషత్ అవార్డుల్లో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగు అవార్డులు సాధించిన సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జిల్లా ఆసుపత్రి వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డుల్లో భాగంగా సూపరింటెండెంట్, సివిల్ సర్జన్ (అనస్తీషియా విభాగం) డాక్టర్ కే. శ్రీధర్ ప్రథమ అవార్డు అందుకున్నారు. అలాగే 3 వేలకు పైగా ఆరోగ్యశ్రీ కేసులు నిర్వహించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు రెండవ అవార్డు లభించింది. తెలంగాణ డయాగ్నస్టిక్ సేవల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు మూడవ అవార్డు అందుకోగా, రేడియాలజీ విభాగం తరపున డాక్టర్ సంధ్యారాణి నాలుగో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వైద్య బృందం తమకు లభించిన అవార్డులను జిల్లా కలెక్టర్ కి చూపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో సూపరింటెండెంట్‌ను, వైద్యులను, నర్సింగ్ సిబ్బందిని, పారామెడికల్ సిబ్బందిని, సపోర్టింగ్ మరియు సానిటేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణ మని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న ఉచిత, నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి 4 అవార్డు లు

- ఆరోగ్యశ్రీ,టి-హబ్ సేవల్లో రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అగ్రస్థానం
- ప్రభుత్వ విప్ పెద్దపల్లి చింతకుంట విజయరమణా రావు



వార్తా 7వ పేజీలో

# మల్లారెడ్డిపేటకు సబ్ స్టేషన్లను మంజూరు

## హర్షం వ్యక్తం చేసిన గ్రామ సర్పంచ్ మహేష్ ఏఎంసి వైస్ చైర్మన్ అంజిరెడ్డి



**గంభీరావుపేట ఏప్రిల్ 8 (జనంసాక్షి):**
గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామనికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు 3 కోట్ల 10 లక్షలతో సబ్ స్టేషన్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం హర్షం వ్యక్తం చేస్తు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. మంత్రి పొన్నం ప్రభాకర్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి. ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామ సర్పంచ్ భీకోటి మహేష్ యాదవ్. ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి. ఉప సర్పంచ్ వెతుకు బాబు. గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్ రెడ్డి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు కావడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా తెలంగాణలో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో లోడ్ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం పలు ప్రాంతాల్లో 33/11 కేవీ సబ్ స్టేషన్లను మంజూరు. చేస్తోంది. కొత్త సబ్ స్టేషన్ల ఏర్పాటుకు రూ. 3.కోట్లు10 లక్షలు నిధులు మంజూరయ్యాయి. సబ్ స్టేషన్ మంజూరు వివరాలు:ముఖ్య ఉద్దేశం: విద్యుత్ లోడ్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించడం రైతులకు, గృహ వినియోగదారులకు తక్కువ వోల్టేజ్ సమస్యల నుండి ఉపశమనం. ఈ సబ్ స్టేషన్ ద్వారా గ్రామంలో విద్యుత్ అవసరాలను తీర్చనున్నారు తెలిపారు.

## డంప్ యార్డ్ సమస్యపై కలెక్టర్‌తో చర్చించిన వాడితల ప్రణవ్

ఇప్పటికే మంత్రులతో,మున్సిపల్ శాఖ అధికారులతో ఈ విషయంపై పలుమార్లు చర్చించిన ప్రణవ్

వార్తా లోపలి పేజీలో



# మాతా శిశు కేంద్రాన్ని మహత్తరంగా తీర్చిదిద్దండి

**అత్యుత్తమ సేవలకు కేరాఫ్ అడ్రస్ గా నిలపండి**
**చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేయండి**
**మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో అన్ని విభాగాల తనిఖీ**
**కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనంసాక్షి) :**
కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని మరింత మహత్తరంగా తీర్చేదిద్దాలని ఇందుకు వైద్యాధికారులు, వైద్య నిపుణులు, సిబ్బంది కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన సేఫ్ మదర్స్ డే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాతా శిశు కేంద్రంలో అన్ని విభాగాలను సందర్శించారు. గైనకాలజిస్టులు, పిల్లల వైద్య నిపుణులు, రేడియాలజిస్టులతో చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా వైద్యులు పనిచేయాలని సూచించారు. అదనంగా ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మెటర్నిటీ వార్డులు, స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న పోషకాహారానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులకు సమయానికి పోషకాహారం అందించాలని ఆదేశించారు. పోషకాహారానికి సంబంధించి ఎప్పటికప్పుడు ఇండెంటు సరిచూసుకోవాలన్నారు. సమయానికి చిన్నారులకు ఆహారం అందించాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డిఈఐసి) ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు, వివిధ వ్యాధులతో చికిత్స పొందుతున్న వారు, శారీరకంగా మానసికంగా ఎదుగుదల తక్కువ ఉన్నవారు పుట్టుకతో వచ్చిన సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్య బృందానికి సూచించారు. వారికి అన్ని విధాలుగా వైద్య సేవలు అందించాలని ప్రైవేట్ ఆస్పత్రిలకు దీటుగా ఏమైనా వైద్య పరికరాలు అవసరం ఉంటే మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షనే ధ్యేయంగా విధులు నిర్వర్తించాలని చెప్పారు. చిన్నారులకు ఏ లోటు రాకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. ఏ ఇబ్బంది వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మొత్తానికి కరీంనగర్ మాత శిశు ఆరోగ్య కేంద్రం అంటే చిన్నారుల వైద్య సంరక్షణ విషయంలో మంచి గుర్తింపు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారులు వారి తల్లిదండ్రులతోనూ వైద్య సేవల విషయంలో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ జి. వీరారెడ్డి, ఏఆర్ఎంఓ నవీనా, సుధాకర్, డిప్యూటీ సూపరిండెంట్ ఉదయ్ ఆదిత్య, గైనకాలజిస్టు, పిల్లల వైద్య నిపుణులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా యాదగిరి సునీల్ రావు బాధ్యతల స్వీకరణ

## యాదగిరి సునీల్ రావుని శాలువతో సత్కరించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 08 (జనంసాక్షి):**
కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా యాదగిరి సునీల్ రావు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా నూతనంగా ఎన్నికైన యాదగిరి సునీల్ రావు బుధవారం శుభముహూర్తాన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ లోని తన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, యాదగిరి సునీల్ రావు ని శాలువతో సత్కరించి డిప్యూటీ మేయర్ కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో మేయర్ కోలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ల అందర్నీ కలుపుకొని నగరంలో ఏ సమస్య లేకుండా పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేసి కరీంనగర్ ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేసి, మిఠాయిలు తినిపించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

# సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందుతాయి

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బుధవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వికలాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ పలు అభివృ ద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా వికలాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచు కుని 18 స్కూటీలు, 7 ల్యాప్‌టాప్‌లు, 1 ఆధునిక 5+ మొబైల్, 2 టాబ్‌లను పంపిణీ చేశారు. ఈ పరికరాలు వికలాంగులకు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించి, వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అలాగే అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో 203 మంది అంగన్వాడీ సిబ్బందికి 5జీ మొబైల్స్‌ను అందజేశారు. ఈ సాంకేతిక పరికరాల ద్వారా సేవలు వేగవంతంగా, పారదర్శకంగా ప్రజలకు అందుతాయని తెలిపారు.ఇదే కార్యక్రమంలో స్థానిక 37వ డివిజన్‌కు చెందిన ఒక ఆయా సిబ్బందికి అంగన్వాడీగా పదోన్నతి కల్పించడం ద్వారా వారి సేవలను గుర్తించి ప్రోత్సహిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రతి వర్గానికీ సహాయం అందిస్తూ, ముఖ్యంగా వికలాంగులు, మహిళా సిబ్బంది ఆత్మనిర్భరత సాధించేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం రైల్వే స్టేషన్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు



**గోదావరిఖని, జనంసాక్షి :**నేరాల నియంత్రణ, గంజాయి అక్రమ రవాణా మరియు వినియోగం అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ఆదేశాల మేరకు రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సంధ్యారాణి ఆధ్వర్యంలో బుధవారం రామగుండం రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన తనిఖీలలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పాల్గొన్నారు.యువత, ప్రజల ఆరోగ్యానికి, ప్రాణాలకు హాని కలిగించే గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా రైల్వే స్టేషన్‌లో స్థానిక పోలీసులు,నార్కోటిక్ ట్రైనింగ్ స్నిఫర్ డాగ్, స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు,పార్సెల్ సర్వీస్ కేంద్రాలు, మహారాష్ట్ర వైపు నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయాణించే రైల్వే బోగీలు, అనుమానాస్పదంగా కనిపించే ప్రతి పార్సిల్, రవాణా బ్యాగులు, ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు.గంజాయి, డ్రగ్స్, ప్రభుత్వం నిషేధించిన ఉత్పత్తుల రవాణాను అరికట్టే క్రమంలో ఈరోజు రైల్వే స్టేషన్‌లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రవాణా,విక్రయాలు, గంజాయి పంటల సాగు చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే విక్రయదారులపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి,వారిపై నిరంతర నిఘా ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లాకు మహారాష్ట్ర మరియు ఇతర ప్రాంతాల నుంచి రైల్వే మార్గం ద్వారా గంజాయి రవాణా జరిగే అవకాశం ఉన్నందున విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నట్లు ఏసీపీ తెలిపారు. ఈ తనిఖీలలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ రమేష్, అంతర్గం ఎస్ఐ వెంకట స్వామి, ఎస్టీపీసీ ఎస్ఐ లచ్చన్న,సర్కిల్ పోలీసులు,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన అల్లిపూర్ పాలకవర్గ సభ్యులు



**జనం సాక్షి రాయికల్ :**జగిత్యాల్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన అల్లిపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు అల్లిపూర్ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మరియు గ్రామంలో ఇటీవల ప్రారంభం అయిన వారసంత కోసం ప్రజల కోరిక మేరకు హై మాస్ లైట్ ను మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమీ వెంకటేష్, ఉప సర్పంచ్ గురులింగు వినయ్ కుమార్, వార్డు సభ్యులు జాగిరి ప్రశాంత్, కల్లెడ గంగాధర్, ఎంబారి సాయి కుమార్, అత్తినేని వనిత, మందుల రాధ, ఉరుమడ్ల సంధ్య -శ్రీనివాస్, ఉరుమడ్ల దీపిక -సంజీవ్, అట్కాపురం భవాని -గంగశేఖర్ లు పాల్గొన్నారు.

# నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను సింగరేణిలో అమలు చేయవద్దు

## బ్యాడ్జీలతో బొగ్గు గనులు డిపార్ట్మెంట్లలో నిరసన



**గోదావరిఖని, జనంసాక్షి :**గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) ఆర్ జి వన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 1, 2, 2ఏ, 11వ గనుల మేనేజర్లకు బుధవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా లిగోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఈ నరేష్‌లి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పోరాడి సాధించుకున్న ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కొరకు నాలుగు లేబర్ కోడ్ లుగా మార్పు చేసి ఏప్రియల్ ఒకటి నుండి దేశవ్యాప్తంగా అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని అమలు చేయాలా వద్దా అనే నిర్ణయం తీసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని కార్మికులు కార్మిక సంఘాలు, అధికారులు, యాజమాన్యం ప్రభుత్వం సమిష్టిగా సింగరేణి సంస్థ పురోగతికి కృషి చేయాల్సిన సమయంలో ఈ నాలుగు లేబర్ కోడ్ లు పారిశ్రామిక వివాదాలకు దారి తీయడమే కాకుండా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నిబంధనలు ఇందులో ఉన్నాయని ఈ నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని దేశవ్యాప్త బ్లాక్ డే గా పాటించండి అని అన్నారు పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని తాకట్టుపెట్టి నాలుగు లేబర్ కోర్టులో రద్దయి వరకు కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గు గాని కార్మిక సంఘం.(ఐ ఎఫ్ టీ యు) రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, ఐ రాజేశం,ఎస్ ప్రసాద్, చింతల శేఖర్, పేరుక మొండయ్య,ఎడ్ల రవికుమార్, పోగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఖరీఫ్‌లో 150 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాటే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**యైటింక్లయిన్ కాలనీ (పాలకుర్తి) ఏఫ్రిల్ 08 (జనంసాక్షి):** రాబోయే ఖరీఫ్ నాటికి గ్రామంలో అదనంగా 150 ఎకరాల్లో ఆయిల్ పామ్ నాటడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష తెలిపారు. బుధవారం పాలకుర్తి మండలం ఈసాల తక్కలపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ పంట సాగు పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం అందించే లాభదాయక పంటగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకొని రైతులు ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని సూచించారు. గ్రామంలో సుమారు 150ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగుకు రైతులు సిద్ధంగా ఉన్నప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా వివిధ కారణాల వల్ల నాటడం జరగలేదని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ఈ 150ఎకరాల్లో తప్పనిసరిగా కొత్తగా ఆయిల్‌పామ్ నాటేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో ప్రస్తుతం 210 మంది రైతులు 312 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని పేర్కొంటూ, ఆయిల్‌పామ్ నాటిన మొదటి మూడు సంవత్సరాల్లో మధ్యంతర పంటగా పత్తిని సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు. రైతులకు తక్కువ ఖర్చుతో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేయడానికి జిల్లా పరిపాలన ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతుల అందరికీ విద్యుత్ సరఫరా కల్పించబడుతుందని, 40 శాతం వ్యయాన్ని భరించే రైతులకు బోర్‌వెల్లు ఏర్పాటు చేయడానికి కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ పంటకు ఎకరాకు నాలుగు సంవత్సరాలపాటు సుమారు రూ.52 వేల విలువైన సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ పంటకు మొదటి విడతగా లబ్ధి పొందిన రైతులు స్వప్న, చంద్రయ్యలకు రూ.43 వేల విలువైన చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు. పంట సాగులో శాస్త్రీయ పద్ధతులు అనుసరించడం, నాణ్యమైన మొక్కలను మాత్రమే నాటడం, నీటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. అలాగే రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో సాగు పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హనుమాన్‌నగర్‌లోని డ్రైనేజీలను పరిశీలించిన కార్పొరేటర్

## డ్రైనేజీల పూడిక తీయించిన కార్పొరేటర్ చక్రపాణి

**యైటింక్లయిన్ కాలనీ ఏఫ్రిల్ 08 (జనంసాక్షి):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ హనుమాన్ నగర్, ఇంద్రానగర్, లక్ష్మీ నగర్ ప్రాంతాల్లోని డ్రైనేజీలను డివిజన్ కార్పొరేటర్ దేవనపల్లి చక్రపాణి పరిశీలించారు. బుధవారం డివిజన్ పరిధిలో ఉన్నటువంటి డ్రైనేజీలను పరిశీలించి మాట్లాడారు. గత కొన్ని నెలలుగా నుండి డ్రైనేజీలు నిండిపోతున్న పట్టించుకోలేదన్నారు. డ్రైనేజీల్లోకానీ, మన చూట్టు ప్రక్కలగానీ ఏలాంటి చెత్తవేయరాదని సూచించా. కార్పోరేషన్ ద్వారా వచ్చే చెత్త బడ్లకు చెత్తను వేయాలని సూచించారు. డివిజన్‌లో ఏలాంటి సమస్య ఉన్నా తనకు తెలియజేయాలన్నారు. డివిజన్‌లో తిరిగి చూడగా కొన్ని డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండడంతో వెంటనే మున్సిపల్ సిబ్బందికి శుభ్రం చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యం- మా ప్రాధాన్యం, శుభ్రత- మా బాధ్యత అనే లక్ష్యంతో వేగవంతమైన చర్యలు చేపట్టామని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని, మా డివిజన్‌లో ఏ సమస్య వచ్చినా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వెంటనే స్పందించే ప్రజా ప్రతినిధిగా సేవలందించేందుకు కట్టుబడిగా వుండి డివిజన్‌ను అభివృద్ధే నా ధ్యేయమని అన్నారు. ఆయన వెంట డివిజన్ ప్రజలు తదితరులు ఉన్నారు.



# పరోక్ష ధూమపానం

**ఏఫ్రిల్ 08 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో పుట్టగొడుగుల్లాగా టీ పాయింట్లు కెమికల్ తో తయారవుతున్న టీ. టీ స్టాల్ లోపల ప్రత్యేక గది, లేదా పరద చాటు. తాగేది టీ కానీ పీల్చేది సిగరెట్ పొగ కొన్ని టీ స్టాల్లో.అలసిపోయి టీ తాగుదామని స్టాల్ కి వెళ్తే మన గుండెను చంపే పొగలు తెరచాటునుండే కొన్ని టీ స్టాల్ లలో , ప్రత్యేక గది లేదా పరదా చాటు. సిగరెట్ పొగలు. అరికడితేనే తప్ప సామాన్య టీ తాగే ప్రజలకు రోగాలు తప్పవు. మీ ప్రకృతి ప్రకాష్.ధూమపానం వల్ల కలిగే ప్రధాన అనర్థాలుక్యాన్సర్ నోరు, గొంతు, ఊపిరితిత్తులు మరియు అన్నవాహిక క్యాన్సర్లు.గుండె రక్తనాళాలు గుండెపోటు రక్తపోటు సమస్యలు. శ్వాస కోశ వ్యాధులు: ఆస్తమా, దీర్ఘకాలిక బ్రోంకైటిస్, మరియు దగ్గు.పరోక్ష ధూమ పానం పొగ తాగేవారి పక్కన ఉండేవారికి, ముఖ్యంగా పిల్లలకు కూడా హానికరమైన వ్యాధులు వస్తాయి.. సిగరెట్ జనం మధ్యలో తాగరాదు. నీవు చచ్చేది కాక జనాన్ని చంపకు. సిగరెట్ పట్టకు మిత్రమా

# మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి




## కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 08 (జనం సాక్షి):**మహిళలు ప్రధానంగా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య అన్నారు.బుధవారం ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహణ (మహిళ సిబ్బందికి ఆరోగ్యం పై అవగాహన క్యాన్సర్ స్క్రీనింగ్ ) కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ మరియు ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ నిజామాబాదు వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ( మహిళలకు క్యాన్సర్ సంబంధించిన) నిర్వహించారు .ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది 24/7 విధినిర్వహణలు నిర్వహిస్తూ తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు ఎల్లప్పుడూ తీసుకోవాలని అందుకోసం డాక్టర్ ల సూచనలు, సలహాలు పాటించాలని తెలియజేయడం జరిగింది.మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం గురించి వివరించారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడం ద్వారా చికిత్స సులభం అవుతుందని ప్రతి ఒక్కరూ నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యం బాగున్నప్పుడే విధి నిర్వహణకు తమ శరీరం సహకరిస్తుందని కావున ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సిబ్బంది ఎల్లప్పుడూ మందులు వాడే బదులు ముందస్తు జాగ్రత్తలు పాటించి నట్లయితే ఆరోగ్యానికి ఎలాంటి హాని కలవకుండా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో లభ్యమవుతున్నటువంటి ఫ్రూట్స్ వివిధ రకాల ఫ్రూట్స్ నుండి అన్ని రకాల జాగ్రతలు తీసుకొని వాటిని వాడాలని తెలిపారు. మన శరీరమునకు ఏ ఆహారం తింటే జీర్ణం అవుతుందో అదే ఆహారాన్ని తీసుకోవాలని అంతేకానీ జీర్ణం కానీ ఆహారము తీసుకొని బాధపడకూడదు అని అన్నారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని , ప్రతి ఆరు నెలలకు ఒకసారి సిబ్బంది తమ ఆరోగ్యాన్ని సంబంధిత డాక్టర్లకు చూయించుకోవాలని , డాక్టర్ల సూచనలు సలహాలు తప్పనిసరి పాటించాలని కోరారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ మరియు ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఇలాంటి క్యాంపు నిర్వహించడం ఎంతో శోభదాయకమని భవిష్యత్తులో ఇలాంటి క్యాంపులు ఇంకా అనేక నిర్వహించాలని పోలీస్ కమిషనర్ గారు ఆకాంక్షించారు.అనంతరం పోలీస్ కమిషనర్ ఇట్టి క్యాంప్ ని ప్రారంభించడం జరిగింది. తదుపరి క్యాంపుకు వచ్చినటువంటి మహిళా పోలీస్ సిబ్బందికి ఉచితముగా వైద్యం అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి ఉచిత మందుల పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందికి ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ వైద్య విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు.క్యాన్సర్ లక్షణాలు నివారణ చర్యలు మరియు తగిన జాగ్రత్తలపై సమగ్ర సమాచారం సంబంధిత డాక్టర్ల ద్వారా అందించబడింది. ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్ , సర్వికల్ క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. 30 సంవత్సరాల పై బడిన మహిళలు 03 సంవత్సరాలకు ఒక సారి పంప్స్మీర్ పరీక్ష 40 సంవత్సరాలు పై బడిన మహిళలు 02 సంవత్సరాలకు ఒక సారి మామోగ్రఫీ పరీక్ష చేయించుకోవాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జి. బస్వారెడ్డి , అదనపు డి.సి.పి (సి.ఏ.ఆర్) కె. రాంచందర్ రావ్ , పోలీస్ యూనిట్ డాక్టర్ సరళ , డాక్టర్ జి.అమర్ దీపిక (మెడికల్ డైరెక్టర్ ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్) , డాక్టర్ పి.అరవింద్ (రేడియేషన్ ఒంకలోజిస్ట్) ,డాక్టర్ శైలజ (గైనకాలజిస్ట్) , డాక్టర్ రితిక (డి.ఎమ్.ఓ ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్), డాక్టర్ రవీంద్రనాథ్ సూరి (సీనియర్ డాక్టర్ ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్ ) , మధు (స్క్రీనింగ్ క్యాంపు కోఆర్డినేటర్) , నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బంది , పోలీస్ కార్యాలయం రేంజ్ కార్యాలయం మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జార్జి రెడ్డి 54 వ వర్ధంతి సభలను విజయవంతం చేయండి

## పిడిఎస్ యూ నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 08:(జనం సాక్షి )**ఉస్మానియా అరుణతార ,యువ మేధావి పి డి ఎస్ యూ వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జ్ రెడ్డి 54 వ వర్ధంతి సభలు ఈ నెల 10 నుండి 14 వరకు జరుగుతాయని సభలను విజయవంతం చేయాలని పి డి ఎస్ యూ నిజామాబాద్ నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారుఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో జి జి కళాశాల ప్రాంగణంలో కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభల పోస్టర్లను పి డి ఎస్ యూ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది .ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ జార్జ్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో పి డి ఎస్ యూ విద్యార్థి సంఘాన్ని స్థాపించాడని, ఆయన ఆశయాల కోసం విద్యార్థుల సమస్యల పరిష్కారం కై లక్షలాదిమంది పి డి ఎస్ యూ కార్యకర్తలు దేశంలో పనిచేస్తున్నారని, ఆయన స్ఫూర్తి ఆశయాలు నేటికి సజీవంగానే ఉన్నాయని,నేడు కేంద్ర ప్రభుత్వం అశాస్త్రీయ విద్యా విధానాలను విద్యలో ప్రవేశపెడుతున్నారని, విద్యను మొత్తం కాషాయకరిస్తున్నారని, దేశంలో అసమానతలు పెరిగిపోయాయని, జార్జ్ రెడ్డి స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు నవీన్,రాజు. కల్యాణ్.మనోజ్.వంశీ,శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గంభీరావుపేట ఏప్రిల్ 08 (జనం సాక్షి):** ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మరియు అల్యూమిని కోఆర్డినేటర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సమావేశంలో 25 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని తన అనుభవాలను వివరించడం జరిగింది.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కళాశాల లో అలుమని కీలక పాత్ర వహిస్తుందని, ప్రస్తుత విద్యార్థులకు అలుమని మార్గ నిర్దేశంగా ఉండాలని సూచించారు. అలుమని ప్రెసిడెంట్ దోసల శంకర్ మాట్లాడుతూ అప్పుడు తాము చదువుకు న్నప్పటి వసతుల కంటే ప్రస్తుతం అన్నీ సౌకర్యాలు ఉన్నందున సద్వినియో గపరచుకొని ఉన్నత ఉద్యోగాలు పొందాలని కోరాడు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులందరు పాల్గొన్నారు.

# అబ్కారి శాఖలో పంపకాల లొల్లి

**ఉమ్మడి జిల్లా వైన్స్ ల నుండి భారీ మొత్తంలో వసూల్.**

**కిందిస్థాయి సిబ్బందికి పంచకపోవడంతో రాద్ధాంతం.**




**నిజామాబాద్ బ్యూరో, ఏప్రిల్ 6 (జనంసాక్షి):**నలుగురు నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా తయారైంది ఎక్సైజ్ శాఖ పనితీరు. మామూళ్ల రూపంలో వసూలు చేసిన డబ్బుల కోసం ఓ అధికారి కింది స్థాయి సిబ్బందికి మధ్య విభేదాలు ఆ శాఖ పరువును బజారుకీడిస్తున్నాయి.నిజామాబాద్ అబ్కారీ శాఖలో వసూల్ రాజా ఉదశీతం ఆ శాఖలో కలకలం రేపింది. ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఎక్సైజ్ శాఖలో ఓ అధికారి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలోని వైన్స్ ల నుండి లక్షల రూపాయల వరకు వసూలు చేసినట్లు తెలుస్తుంది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి మద్యం షాపుల నుండి వసూలు చేసిన మామూళ్ల నుండి కిందిస్థాయి సిబ్బందికి ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. అయితే ఈసారి ఓ అధికారి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 150 వైన్స్ ల నుండి 20వేల చొప్పున వసూలు చేసినట్లు ఆ శాఖలో ప్రచారం జరుగుతుంది. అలా వసూలు చేసిన దాంట్లో సింహభాగం అధికారి తన వద్ద ఉంచుకొని మిగిలిన దానిని కింది స్థాయి సిబ్బందికి పంచడం ఆనవాయితీగా వస్తుంది. కానీ సదరు అధికారి వసూలు చేసిన మామూళ్ల ను సిబ్బందికి పంచకుండా తప్పించుకుని తిరగడంతో కిందిస్థాయి సిబ్బంది అధికారిపై తీవ్ర స్థాయిలో అగ్రహంతో ఉన్నట్టు తెలుస్తుంది. సదరు అధికారి తనకు అనుకూలంగా ఉన్నవారికి వసూలు చేసిన మామూళ్ల సొమ్ము నుండి కొంతవరకు ముట్ట చెప్పి మిగిలిన వారికి మొండి చేయి చూపించడంతో ఈ పంచాయతీ ఉన్నతాధికారుల వద్దకు చేరినట్లు సమాచారం. సదరు అధికారి కింద మొత్తం 22 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వారిలో నలుగురు హెడ్ కానిస్టేబుళ్ళు, మిగిలిన వాళ్ళు కానిస్టేబుళ్ళు ఉన్నారు. అయితే నెల రోజులు గడుస్తున్న తమకు రావాల్సిన మామూళ్ల వాటా ఇవ్వకపోవడంపై కిందిస్థాయి సిబ్బంది ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ మామూళ్ల లొల్లి ప్రస్తుతం ఎక్సైజ్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. అయితే ఆ అధికారికి కిందిస్థాయి సిబ్బంది రెండు రోజుల గడువు విధించినట్లు సమాచారం. అంతకుముందే ఈ విషయాన్ని యూనియన్ కు ఫిర్యాదు చేసిన యూనియన్ ప్రతినిధులు మాత్రం తమ పై స్థాయి అధికారిని అడిగే సాహసం చేయకపోవడంతో కొందరు కానిస్టేబుళ్ళు యూనియన్ కు రాజీనామా చేయనున్నట్లు ఎక్సైజ్ శాఖలో ప్రచారం సాగుతుంది. సదరు అధికారి గతంలోనూ రామడుగు గ్రామంలో ఓ కల్లు వ్యాపారిని పట్టుకొని అతని నుండి 30 వేల రూపాయలు లంచం తీసుకొని ఆల్ప్రా జోలం తో పాటు ఎలాంటి కేసు నమోదు చేయకుండా వదిలేసినట్లు అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ఆ శాఖ ఉన్నతాధికారికి ఫిర్యాదులు అందిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కనీసం విచారణ కూడా జరపలేదన్న విమర్శలు అప్పట్లో వ్యక్తమయ్యాయి. దీంతోపాటు తరచుగా బెల్ట్ షాప్ ల నుండి మామూళ్లు వసూలు చేయడంపై సదరు అధికారికి సమాన హోదా కలిగిన ఓ అధికారి తీవ్రంగా మందలించినట్లు సమాచారం.ఆ అధికారి తన డ్రైవర్ ఫోన్ పే ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఉమ్మడి జిల్లా నుండి మూడు కోట్ల వరకు డబ్బులు వసూలు చేసిన విషయం ఎక్సైజ్ శాఖలో తీవ్ర దుమారానికి దారి తీసింది. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా, మామూళ్ళు షారా మామూలే నని నీరుగారుస్తారా అన్నదానిపై ఆ శాఖలో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం మామూళ్ల పంచాయతీ ఉన్నతాధికారి పరిధిలో ఉన్నట్లు తెలిసింది.

# ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్న సిబిఐ పార్టీ-- పశ్య పద్మ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (జనం సాక్షి)**ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ అని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ అన్నారు. రెండవ రోజు సందర్భంగా బుధవారం కామారెడ్డి జిల్లా కొత్త బస్టాండ్ లో విరాళాల సేకరణ చేశారు.ప్రజా పోరాటాల కోసం నిత్యం సిపిఐ పోరాడుతుందని పేద మధ్యతరగతి ప్రజల కోసం నిత్యం ఉద్యమాలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు అదేవిధంగా సామాన్యులు జీవించే హక్కును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆమె అన్నారు కార్మికుల విద్యార్థుల కర్షకుల మేధావుల గొంతులను ప్రశ్నించే గొంతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నారని ఆమె అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిరుద్యోగులకు విద్యార్థులకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆమె అన్నారు. ప్రజా సమస్య పరిష్కరించుకుంటే భారత కమ్యూనిస్టు పార్టీగా నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని ఆమె కింద రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ. సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి,ఎల్. దశరథ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్, సిపిఐ నాయకులు ప్రవీణ్, సాయిలు, ఆముదాల ఏఐఎస్ఎఫ్ నాయకులు సంపత్, శివప్రసాద్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తాడ్కోల్ గ్రామ రేషన్ డీలర్ పై గ్రామస్తుల ఫిర్యాదు

## కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ కిరణ్మయి హామీ



బాన్సువాడ ఏప్రిల్ 8 (జనం సాక్షి )బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామంలో రేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పి పేద ప్రజల నుంచి ఒక్కొక్కరి వద్ద ?5,000 వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెలువడాయి. ఈ విషయాన్ని గ్రామస్తులు బీజేపీ నాయకులతో కలిసి మంగళవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి ఫిర్యాదు చేశారు.గ్రామంలోని రేషన్ షాప్ నంబర్ 2901006 డీలర్ రేషన్ కార్డు కోసం అక్రమంగా డబ్బులు వసూలు చేస్తుండడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బాధితులు తెలియజేశారు. ఈ విషయం మీద సంబంధిత రెవిన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపడితే పూర్తి నిజాలు వెలుగులోకి వస్తాయని గ్రామస్తులు పేర్కొన్నారు.అక్రమ వసూళ్లలో పాత్ర ఉన్న రేషన్ డీలర్‌పై కఠిన చర్యలు తీసుకుని, డీలర్‌షిప్ రద్దు చేయాలని, ప్రజలు ఇచ్చిన డబ్బులను వెంటనే తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఫిర్యాదు స్వీకరించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, వెంటనే విచారణ ప్రారంభించిచట్టపరమైన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, నాగరాజు రాజారెడ్డి, సంతోష్, తుకారాం, సరిత, దత్తు, లక్ష్మణ్, రాజాసింగ్, బాధితులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ ఫ్యాన్స్ సేవా కార్యక్రమాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (జనంసాక్షి)** వేములవాడలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శీలం విజయ్ యాదవ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో పాటు జన్మదిన వేడుకలను బుధవారం నిర్వహించారు. మహిళల్లో గర్భాశయ సర్వైకల్ క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించేందుకు హెచ్పివి వ్యాక్సిన్ పై పోస్టర్‌ను తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 9 నుండి 14 ఏళ్లలోపు బాలికలకు హెచ్పివి వ్యాక్సిన్ వేయించడం ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చన్నారు.సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ మంచి నిర్ణయం తీసుకున్న అల్లు అర్జున్,వారి ఫ్యాన్స్ సభ్యులను అభినందించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చరణ్, తిరుపతి, విక్రమ్ యాదవ్, శేఖర్ పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ స్పీకర్



మల్యాల ఏప్రిల్ 8 (జనం సాక్షి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని బుధవారం మాజీ స్పీకర్ మధుసూదనా చారి కుటుంబ సమేతంగా దర్శించుకు న్నారు. ఆలయ అధికారులు అర్చకులు మంగళ వాయిద్యాలతో వారికి ఘన స్వాగతం పలికారు,అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. మాజీ స్పీకర్ ను ఆలయ ఈవో ఎస్.అంజనారెడ్డి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానాచారి కపిందర్,పూజారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాట తప్పని కేంద్రమంత్రి బండి సంజయ్

**ముస్తాబాద్ ఏప్రిల్ 8 ( జనం సాక్షి )**ఎంపీ నిధులతో ముస్తాబాద్ మండలానికి 4 బోర్ మోటార్లు మంజూరు చేసినట్లు మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్తె .లిపారు. తెర్లుమద్ది1 మొర్రాయిపల్లె 1ముస్తాబాద్ 2. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముస్తాబాద్ పర్యటనలో భాగంగా ఈ వేసవి లో తాగు నీటి కొరతను వారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మంజూరు చేశారు. తెర్లుమద్ది గ్రామంలో ఎంపీ ల్యాండ్స్ ద్వారా మంచి నీటి కొరకు బోర్ వేయించటం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్, తెర్లుమద్ది గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ(నవీన్) సెక్రటరీ సౌజన్య ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్ లు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజగౌడ్, బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బట్టు దీప బూత్ అధ్యక్షులు చిర్రం మహేష్, పల్లె తిరుపతి సోషల్ మీడియా కో కన్వీనర్ ధను బీజేపీ కార్యక ర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం

## క్షేత్రస్థాయిలో పనుల పురోగతి పరిశీలన



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 08 (జనం సాక్షి ) :**ధర్పల్లి మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పుతున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ధర్పల్లిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 30 పడకల స్థాయి నుండి 100 పడకలకు పెంచుతూ ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. అన్ని వసతులతో నూతన భవన నిర్మాణం కోసం రూ. 33.15 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ధర్పల్లి ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన పనుల నాణ్యతను పరిశీలించి, ఇంకనూ చేపట్టాల్సి ఉన్న పెండింగ్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పనులు మందకొడిగా కొనసాగుతుండడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఎంతమంది కార్మికులు రోజువారీగా పనుల్లో పాల్గొంటున్నారని ఆరా తీశారు. పనులను వేగంగా జరిపించాలని, వచ్చే సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయించాలని గడువు విధించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయితే పనులకు ఆటంకం కలిగే అవకాశాలు ఉన్నందున యుద్ధప్రాతపదికన పనులు జరిగేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని అన్నారు. భవన నిర్మాణం పూర్తి చేయడంతో పాటు ఆసుపత్రికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ పనులలో నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని, పనితీరులో మార్పు కనిపించకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజారోగ్యంతో కూడుకుని ఉన్నందున ఏరియా ఆసుపత్రి నిర్మాణం పనులను వేగవంతంగా జరిపించాలని, అదే సమయంలో నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇసుక కొరత వంటి సాకులు చెప్పవద్దని, టీజీఎండీసీ ద్వారా అనుమతులు తీసుకుని నిర్మాణాలకు సరిపడా ఇసుక నిల్వలను సమకూర్చుకోవాలని సూచించారు. ఉదయం వేళలోనే ఇసుక రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రి సమయాలలో ఇసుక వాహనాలు తిరుగకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధాన రహదారి నుండి ఏరియా ఆసుపత్రి వరకు అప్రోచ్ రోడ్డును సైతం నిర్మించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ శాంత, టీజీఎంఐడీసీ ఏ.ఈ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# డేటా అవసరం లేని వారి కోసం 'స్పెషల్' రీఛార్జ్ ప్లాన్లు



**ముస్తాబాద్ ఏప్రిల్ 8( జనం సాక్షి)** మొబైల్ వినియోగదారుల కోసం టెలికం నియంత్రణ సంస్థ కీలక ప్రతిపాదన చేసింది. కేవలం కాల్స్ ఎస్ఎంఎస్ సౌకర్యాలు మాత్రమే కోరుకునే వారి కోసం ప్రత్యేక రీఛార్జ్ ప్లాన్లను అందుబాటులోకి తీసుకురావాలని టెలికం కంపెనీలకు సూచించింది.డేటా అక్కర్లేని వారికి ఊరట.ప్రస్తుతం మార్కెట్లో ఉన్న దాదాపు అన్ని రీఛార్జ్ ప్లాన్లు డేటాతో కూడి ఉంటున్నాయి. దీనివల్ల డేటా అవసరం లేని వినియోగదారులు కూడా అదనపు భారాన్ని మోయాల్సి వస్తోంది. ముఖ్యంగా సాధారణ ఫీచర్ ఫోన్లు వాడే వారు, కేవలం కాల్స్ మాట్లాడుకునే వృద్ధులు మరియు గ్రామీణ ప్రాంత ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ట్రాయ్ ఈ ప్రతిపాదన చేసింది. వాయిస్ కాల్స్, మెసేజ్‌లు మాత్రమే ఉండే ప్లాన్లు అందుబాటులోకి వస్తే రీఛార్జ్ ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది.వ్యాలిడిటీపై స్పష్టత.ప్రస్తుతం డేటా ప్లాన్లు ఏయే వ్యాలిడిటీలతో (ఉదాహరణకు 28 రోజులు, 56 రోజులు, 84 రోజులు) అందుబాటులో ఉన్నాయో, అదే వ్యాలిడిటీలతో కేవలం వాయిస్ ఎస్ఎంఎస్' ప్లాన్లను కూడా ప్రవేశపెట్టాలని టెలికం సంస్థలకు ట్రాయ్ సూచించింది. దీనివల్ల వినియోగదారులకు తమ అవసరాలకు తగ్గట్టుగా ప్లాన్లను ఎంచుకునే స్వేచ్ఛ లభిస్తుంది. త్వరలోనే జియో, ఎయిర్‌టెల్, విఐ వంటి కంపెనీలు ఈ దిశగా కొత్త ప్లాన్లను ప్రకటించే అవకాశం ఉంది.

# బదనకల్ పాఠశాలలో అన్యువల్ డే ఫంక్షన్ నిర్వహించడం జరిగింది

**ముస్తాబాద్ ఏప్రిల్ 8 (జనం సాక్షి )**చిన్నపిల్లల ఆటపాటలతో తల్లిదండ్రుల సహకారంతో ప్రధాన ఉపాధ్యాయురాలు పావని ఆధ్వర్యంలో 5 తరగతి పిల్లలకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ కాంప్లెక్స్ హెచ్ఎం భూపతి, జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్ రాజ్ కుమార్, చారి సార్, ఉపాధ్యాయులు వార్డ్ మెంబర్లు మా రెడ్డి వెంకట్ రెడ్డి తుపాకుల యాదగిరి గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కస్తూరి యాదమ్మ, వార్డు సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# ప్రపంచ హోమియోపతి దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**ముస్తాబాద్ ఏప్రిల్ 8 (జనం సాక్షి )**ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా ఈ నెల 10 వ తేదీన నిర్వహించబోయే కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 10 వ తేదీన ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు యోగా అవగాహన శిబిరం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందని, అనంతరం అంబేద్కర్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9.30 నుండి ఆయుష్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ విభాగం జిల్లా ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ డా.శశిప్రభ, మెడికల్ ఆఫీసర్ డా.కృష్ణవేణి, యోగా ట్రైనర్లు శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

# కమాన్‌పూర్ ప్రీమియర్ లీగ్ -- సీజన్ 1 ప్లేయర్స్ వేలానికి ఆహ్వానం

**మంథని, ( జనంసాక్షి ) :** స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ శ్రీపాద రావు స్మారకార్థంగా నిర్వహిస్తున్న కమాన్‌పూర్ ప్రీమియర్ లీగ్ (కేపీల్ ) సీజన్--1 సందర్భంగా ప్లేయర్స్ వేలం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రికెట్ క్రీడాకారులకు ప్రతిభను చాటుకునే అరుదైన అవకాశంగా ఈ లీగ్ నిలవనుంది. ఈ వేలం కార్యక్రమం ఏప్రిల్ 09, 2026 తేదీ గురువారం సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కమాన్‌పూర్‌లోని కేఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించబడుతుంది. ఐపీఎల్ తరహాలో జరిగే ఈ వేలంలో పాల్గొనే ఆటగాళ్లు తమ ప్రతిభ ఆధారంగా జట్లలో ఎంపికయ్యే అవకాశం పొందనున్నారు. కమాన్‌పూర్ మండలం, పరిసర ప్రాంతాల క్రికెట్ క్రీడాకారులు, క్రీడాభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. మరిన్ని వివరాల కోసం :
మేడగోని సాయి కిరణ్ సెల్: 96031 71796 ని సంప్రదించాలని కోరారు.

## కలెక్టరేట్లో సురక్షిత మాతృత్వ కార్యక్రమం- ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (జనం సాక్షి)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా, కలెక్టరేట్లోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో సురక్షిత మాతృత్వం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణకు సురక్షిత మాతృత్వం కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. తల్లి, శిశు ఆరోగ్యం రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యమైన అంశమని ఆయన అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ప్రసూతి సేవలను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .అలాగే, ఆరోగ్య సిబ్బంది గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మరింత చురుకుగా పనిచేయాలని ఆదేశించారు .అంగన్‌వాడీ మరియు ఆశా కార్యకర్తలు గ్రామ స్థాయిలో గర్భిణీలను గుర్తించి వారికి అవసరమైన పరీక్షలు, పోషకాహారం, టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురక్షిత మాతృత్వం పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్ లోగర్భిణీ స్త్రీల ఆరోగ్యం, ప్రసవానికి ముందు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత, అలాగే తల్లి, శిశువు సురక్షితంగా ఉండే విధానాలపై అవగాహన పెంపొందించడం. కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని, గర్భధారణ సమయంలో తల్లులు ఎదుర్కొనే సమస్యలు, వాటి నివారణ మార్గాలు, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే సురక్షిత ప్రసవం కోసం ఆసుపత్రుల్లోనే ప్రసవం జరగాలని సూచించారు. ఈ వర్క్‌షాప్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తూ సమాజంలో సురక్షిత మాతృత్వంపై అవగాహన పెంపొం దుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ రవీందర్, వైద్య శాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాటర్ సప్లై సూపర్వైజర్ బాలరాజు పై మాట జారిన 15వ వార్డ్ కౌన్సిలర్ వనిత రామ్మోహన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (జనం సాక్షి)**వాటర్ సప్లై సూపర్వైజర్ బాలరాజు పై మాజీ కౌన్సిలర్ ప్రస్తుత 15 వార్డు రామ్మోహన్ వనిత బుధవారం అతనిపై దుర్భాషలాడారని మున్సిపల్ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో దీనికి నిరసనగా బుధవారం వాటర్ సప్లై పని బంద్ చేసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగింది ఈ యొక్క ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు కందారపు రాజనర్సు మాట్లాడుతూ రామ్మోహన్ పాత కౌన్సిలర్ అయి ఉండి కూడా ఈ సూపర్వైజర్ పై ఇట్లా మాట్లాడడం సరైన పద్ధతి కాదని ఏదైనా ఉంటే మర్యాదపూర్వకంగా పనిచేయించుకోవాలి కానీ ఇలాంటి బెదిరింపులకు పాల్పడడం సరి అయింది కాదు ఈ విషయాన్ని తెలుసుకొని మున్సిపల్ కార్యాలయం వద్దకు 15వ వార్డ్ కౌన్సిలర్ రామ్మోహన్ వచ్చి కార్మిక యూనియన్ సమక్షంలో నేను బాలరాజును కావాలని మాట్లాడలేదని నా వార్డులో పని అవ్వట్లేదు అని మాత్రమే బాధతో అతనిపైన దుర్భాషలాడడం జరిగిందని వ్యక్తిగతంగా నాకు గాని ఆయన మీద ఎలాంటి దురుద్దేశం లేదని నేను కూడా మీ కార్మికులందరికీ ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సంఘటన జరిగినందుకుగాను మీ అందరి సమక్షంలో క్షమాపణ చెప్తున్నాను ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల లక్ష్మణ్ ఈ ధర్నాకు మద్దతు తెలిపారు వారికి ధన్యవాదాలు ఈ ధర్నా కార్యక్రమం ముందుండి నడిపించిన సిఐటియు, ఏఐటీయూసీ, నాయకులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కాత్రియాల ప్రభు,పట్టణ అధ్యక్షులు మీర్జా అయాజ్ బేగ్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఏ రాజు, కే సాయిలు, సహాయ కార్యదర్శి ముధాం కృష్ణ, నర్సింలు, ఏఐటీయూసీ అధ్యక్షులు ఎం లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి నరసింగరావు, జి రాజు, సుదర్శన్, మున్సిపల్ సిఐటియు నాయకులు అబ్బాస్ నాగరాజు అన్నపల్లి శ్రీనివాస్ శంకర్ వై రాజు ఉన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఏపిడి సత్యనారాయణ

**మంథని, ( జనంసాక్షి ) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులను పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామ సర్పంచ్ పల్లె మాధవి - నారాయణ ఆధ్వర్యంలో ఏపిడి సత్యనారాయణ గ్రామాన్ని సందర్శించి ఫారం పండ్లు, చెక్‌డ్యామ్‌లు, సోక్ పిట్స్, రోడ్ల అభివృద్ధి పనులు వృక్షారోపణ, మట్టి పనులు గ్రామ అభివృద్ధికి మరియు ఉపాధి కల్పనకు కీలకం అని కార్మికుల పరిస్థితి, రోజువారీ హాజరు కార్మికులకు పని దొరుకుతోందా లేదా, జాబ్ కార్డులు ఉన్నవారికి పనులు కల్పిస్తున్నారా, కూలీలకు సమయానికి చెల్లింపులు చేస్తున్నారా, బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయా, పూర్తి అయిన పనుల స్థితి పనుల నాణ్యత గురించి ఏపిఓ లావణ్య గారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జె.ఈ క్రిష్ణస్వామి, టి.ఏ సుమలత, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలి

### వి.హెచ్.ఎస్.ఎన్.సి సమావేశంలో సర్పంచ్ గూళ్ల రజిత రాజు

**చిగురుమామిడి ఏప్రిల్08(జనంసాక్షి):**గ్రామస్తులందరికీ మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం,గ్రామ స్థాయిలో ఆరోగ్య నిర్ణయాలు తీసుకోవడం, ముఖ్యంగా అన్‌టైడ్ ఫండ్ ద్వారా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను వెంటనే పరిష్కరించడమే విలేజ్ హెల్త్ శానిటేషన్,న్యూట్రిషన్ కమిటీ ప్రధాన లక్ష్యంమని నవాబుపేట గ్రామ సర్పంచ్ గూళ్ల రజిత రాజు తెలిపారు. మండలంలోని నవాబుపేట గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో బుధవారం వి హెచ్ ఎస్ ఎన్ సి మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పకుండా గర్భిణీలకు, బాలింతలకు,పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని, గర్భవతులు బాలింతల సంక్షేమంతో పాటు పోషకాహారం అందిస్తున్నారని ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను అంగన్వాడి సెంటర్లకు పంపించాలని కోరారు. అనంతరం పౌష్టికాహారం,బాలామృతంను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ ప్రసన్న, గ్రామపంచాయతీ కార్యదర్శి బడుగు సంపత్,అంగన్వాడీ టీచర్లు కవిత,నిర్మల,రేణుక,మహిళా సంఘం సిఏలు శారద,రజిత సరిత,ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.




## కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్‌కు పనులు ముమ్మరం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రుద్రంగి ఏప్రిల్ 8 (జనం సాక్షి)**కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్‌కు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.. బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులతో కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు పరిశీలించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించిన విప్, పనుల వేగాన్ని పెంచాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వచ్చే వర్షాకాలం ప్రారంభానికి ముందే ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి, భీమారం, కథలాపూర్ మండలాల రైతులకు సాగు మరియు త్రాగునీటి అవసరాలను తీర్చే కీలక ప్రాజెక్ట్ అయిన కలికోట సూరమ్మ చెరువు అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. పనుల అమలు పర్యవేక్షణకు ప్రతి 11 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశాల్లో పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సుమారు 43 వేల ఎకరాలకు సాగునీరు అందనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాంతీయ రైతులకు భారీగా లాభం చేకూరనుంది. ఇప్పటికే ప్రాజెక్ట్‌కు సంబంధించిన కుడి, ఎడమ కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పూర్తయిందని, త్వరలోనే కాలువల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

## గునుకుల కొండాపూర్ గ్రామాన్ని సందర్శించిన డిపిఓ



**గన్నేరువరం, ఏప్రిల్ 08 (జనంసాక్షి):** ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామ పంచాయతీలో హెల్త్ వీక్ -- గ్రామ ఆరోగ్య, పోషణ దినోత్సవం (వీకెండ్) బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసర్ వి.జగదీశ్వర్ గ్రామాన్ని అంగన్వాడి స్కూల్ ను సందర్శించారు. ముందుగా వారికి పూల మొక్కలను అందజేసి మహిళలు స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ,ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ సురేందర్, ఉప సర్పంచ్ రాజు, పాలకవర్గ సభ్యులు, గ్రామ మహిళలు, యువకులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, వినోద ఏఎన్ఎం ఆశా వర్కర్ పద్మ,అంగన్‌వాడీ సిబ్బంది, కళావతి ఎస్ హెచ్ జి సభ్యులు,విఓ,సీఏ లు పాల్గొన్నారు.

## పేదింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మండల అధ్యక్షులు హమీద్



**గంభరావ్ పేట ఏప్రిల్ 08 (జనం సాక్షి) :**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చినటువంటి గృహప్రవేశాలు జరుగుతున్నాయి అందులో భాగంగా గంభీరావుపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో సర్పంచ్ నాగపురి బాలరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, ఇంద్రమ్మ ఇళ్ల కమిటీ మెంబర్లు పెద్దూరు గణేష్, ఎలుక రాజు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు, వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని, అప్పుడు ఇందిరమ్మ ఇల్లు, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ప్రతి ఒక్కరికి నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తో పాటు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇంటర్ అడ్మిషన్ షెడ్యూల్ రాలేదు

## జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 08:(జనం సాక్షి )**జిల్లాలో కొన్ని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు 10వ తరగతి ఫలితాలు రాక ముందే ఇంటర్ అడ్మిషన్లను చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇంకా ఇంటర్ బోర్డు అడ్మిషన్ షెడ్యూల్ విడుదల చేయలేదని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. ఇంటర్ బోర్డు ద్వారా కళాశాలల గుర్తింపు ప్రక్రియనే ఇంకా పూర్తి కాలేదని, అనుమతి లేని కళాశాలలలో విద్యార్థులను చేర్చుకోవడానికి వచ్చే వారిని నమ్మవద్దని ఆయన తెలియజేశారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన కళాశాలలలో మాత్రమే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులను చేర్పించాలని తెలియజేశారు. ఇంటర్ బోర్డు షెడ్యూలు విడుదల చేసేంత వరకు ఎవరు ఏ కళాశాలలో చేరడానికి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. కావున విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు గమనించి అడ్మిషన్ ల కోసం వచ్చే వారిని నమ్మి మోసపోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. ముందు అన్ని కళాశాలలు ఇంటర్ బోర్డ్ అనుమతి పొందాల్సి ఉంటుందని తెలిపారు.ఇంటర్ బోర్డ్ అడ్మిషన్ షెడ్యూలు విడుదల చేస్తుందని ఆ తర్వాత అడ్మిషన్ ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. కావున విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు కళాశాలల ప్రలోభాలకు లోనై ఎలాంటి ఫీజులు చెల్లించ రాదని, ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంటర్ బోర్డు అనుమతి పొందిన కళాశాలలలో మాత్రమే ఇంటర్ బోర్డ్ అడ్మిషన్ షెడ్యూలు వచ్చిన తర్వాత చేర్పించాలని ఆయన తెలిపారు.

# గ్రామ ఆరోగ్య పోషణ పారిశుద్ధ్య దినోత్సవం కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (జనం సాక్షి)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి పరిధిలోని పల్లె దవాఖాన శాబ్దిపూర్‌లో గ్రామ ఆరోగ్య, పోషణ, పారిశుధ్య దినోత్స వం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందుతున్న వైద్య సేవలపై పల్లె దవాఖాన వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్యను దృష్టిలో ఉంచుకొని, కలెక్టర్ సమక్షంలో ఒక గర్భిణీ స్త్రీకి హెమోగ్లోబిన్ పరీక్ష నిర్వహించారు. అలాగే షుగర్ పరీక్షలకు సంబంధించిన కిట్లను పరిశీలించారు.గ్రామ జనాభా ప్రాతిపదికన గర్భిణీ స్త్రీల నమోదు పూర్తి స్థాయిలో చేయాలని, పిల్లలకు సమయానుకూలంగా టీకాలు అందించాలని సూచించారు. పోషణ, సీజనల్ వ్యాధులు, క్షయ టీబి, లెప్రసీ వంటి వ్యాధులపై గ్రామ సర్పంచ్, హెల్త్ కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించి సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. డి. రవీందర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజు, మెడికల్ ఆఫీసర్, డీపీఓ పద్మజ, స్థానిక సర్పంచ్, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ సిబ్బందిపై దాడి చేసిన ఘటన స్థలం ని సందర్శించిన ఎస్ ఐ రవి కిరణ్



**కథలాపూర్ ఏప్రిల్ 7(జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని చింతకుంట బీట్ పరిధిలోని విధులు నిర్వహిస్తున్న బీట్ ఆఫీసర్ మరియు వాచర్ రాజరాంతండా సమీపంలోని రిజర్వు ఫారెస్ట్ ప్రాంతంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అడవి ప్రాంతంలోనికి అక్రమంగా ప్రవేశించి కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూమిని చదును చేస్తూ ఉంటే ఎందుకు ఇలా అటవీ భూమిని చదును చేస్తున్నారని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అడగగా వారు అతని విధులకు అడ్డుపడి తనపై మరియు వాచర్ పై దాడి చేసి కొట్టి గాయపరిచినారని ఫిర్యాదు ఇవ్వగా అట్టి భూమిని పరిశీలించి ప్రభుత్వ భూమిని చేసి మళ్ళీ గొడవ కి దిగడంతో బానోతు రామ్ భూక్యా రాజేష్ ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలియజేశారు.

# కుటుంబానికి...సమాజానికి చేసినవే జ్ఞాపకాలుగా మిగిలిపోతయ్

## పిక్కల పెద్ద రాజయ్య సేవలు చిరస్మరణీయం

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**మంథని, ( జనంసాక్షి ) :** మనిషి పుట్టడం, గిట్టడం సర్వసాధారణమేనని, అయితే ఉన్నన్ని రోజుల్లో కుటుంబానికి, సమాజానికి చేసిన సేవలే జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మంథని మండలం చిల్లపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ పిక్కల పెద్ద రాజయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, రాజయ్య కుటుంబసభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో బంధుత్వాలు, ప్రేమ అనురాగాలు కరువవుతున్న తరుణంలో తండ్రి జ్ఞాపకాలను నిలిపేలా రాజయ్య కుటుంబం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గర్వించదగిన విషయమన్నారు. ఆనాడు రాజయ్య కుటుంబానికి, సమాజానికి, గ్రామానికి చూపిన ప్రేమానురాగాలే ఈరోజు జ్ఞాపకాలు నిలిచిపోయాయని, ఆయన ఈనాడు మన మధ్యలో లేకపోయినా గుర్తు చేసుకోవడమే రాజయ్య గొప్ప వ్యక్తి అని అర్థం అవుతోందన్నారు. సమాజంలో ఇలాంటి పరిస్థితి అందరికి రాదని, కొందరు మాత్రమే గొప్పగా కుటుంబాన్ని, సమాజాన్ని గౌరవిస్తారని, అలాంటి వారి జ్ఞాపకాలనే స్మరించుకుంటామని, అందులో పిక్కల పెద్ద రాజయ్య ఒక వ్యక్తి అని ఆయన అభివర్ణించారు. రాజయ్య కుటుంబం సైతం ఆయన సేవలను గుర్తుండేలా విగ్రహం ఏర్పాటు చేసి గౌరవించుకోవడం అభినందనీయమన్నారు. జన్మనిచ్చిన వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలం చిల్లపల్లి మట్టిబిడ్డ సిరిపురం మాజీ ఎంపీటీసీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిక్కల పెద్ద రాజయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహా ఆవిష్కరణలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టడం, చనిపోవడం సహజమే అయినప్పటికి జన్మనిచ్చిన వారి రుణం తీర్చుకునేలా వారి జ్ఞాపకాలను స్మరించుకోవడం అభినందనీయమన్నారు. నేటి సమాజంలో ప్రేమలు, ఆప్యాయతలు, బంధుత్వాలు క్షీణించిపోతున్న క్రమంలో తండ్రిని ఇంత గొప్పగా పూజించుకోవడం అభినందనీయమన్నారు. పిక్కల పెద్ద రాజయ్య తన కుటుంబంతో పాటు సమాజాన్ని ప్రేమించిన గొప్ప వ్యక్తి అని, సుమారు 15ఏండ్ల పాటు తనతో పాటు కలిసి నడిచాడని, గ్రామం, కుటుంబం కోసం ఎంతో తపించేవాడని గుర్తు చేశారు. తల్లిదండ్రులను కన్నవారు చూసుకోవడం లేదని ఈనాడు సోషల్‌మీడియాలో అనేక కథనాలు చూస్తున్నామని, ఈ తరుణంలో పెద్ద రాజయ్య మన మధ్యలో లేకపోయినా ఆయన జ్ఞాపకాలను నెమరవేసుకునేలా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని, పెద్ద రాజయ్య కొడుకుల్లో తాను ఒకడిగా రాజయ్య ఆశయ సాధన కోసం పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ నేతలు పందికొక్కుల సింగరేణినీ కొల్లగొడుతున్నారు



**గోదావరిఖని, జనంసాక్షి :**కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి టెండర్లలో సైట్ విజిట్ నిబంధన పేరుతో కోట్ల బొగ్గు కుంభకోణానికి పాల్పడ్డారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. కాంగ్రెస్ నేతలు ప్రజాధనాన్ని పందికొక్కుల్లా మేస్తూ సింగరేణిని కొల్లగొడుతున్నారని ఆరోపించారు.

బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణిలో సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరు మీద కాంగ్రెస్ కు సంబంధించిన మంత్రుల అనుచరులకు అదేవిధంగా బంధువులకు బొగ్గు గనులను ఓబీ (ఓవర్ బర్డెన్) కాంటాక్ట్స్ కు కట్టబెట్టే విధంగా చేశారని, కమీషన్ల కోసమే సింగరేణిలో సైట్ విజిట్ సర్టిఫికెట్ సిస్టం ను తెచ్చారు.రేవంత్‌రెడ్డి బావమరిది సృజన్‌కి చెందిన శోధా కంపెనీకే ఈ సైట్‌విజిట్ సర్టిఫికెట్ విధానంలో తొలి టెండర్‌ను కట్టబెట్టింద్రు.సింగరేణి టెండర్ల కేటాయింపులో అక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు తెరలేపింద్రు. గతంలో ఎన్నడూ లేనివిధంగా.. కేవలం కమీషన్ల కోసమే సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానాన్ని తెరపైకి తీసుకొచ్చింద్రు.సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ 800 మెగావాట్ల నిర్మాణానికి సంబంధించిన టెండర్లు 7500 కోట్లకు తెలంగాణ టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో టెండర్లను పిలిస్తే దాని రద్దు చేసి 9500 కోట్లకు పెంచడం జరిగిందన్నారు.అదేవిధంగా సింగరేణి కి సరఫరా చేసే ఎక్స్‌ప్లోజివ్స్ ( పేలుడు పదార్థాలు) టెండర్ల లో కూడా అధిక ధరలకు కోడ్ చేసి కంపెనీకి వందల కోట్ల నష్టం చేయడం విడ్డూరమన్నారు.సింగరేణి లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్ల నిర్మాణంలో జరిగిన టెండర్లలో కూడా దేశంలో ఎక్కడ లేని విధంగా 10% నుండి 15% అధిక ధరలకు సంబంధిత అనుచరులకు కట్టబెట్టారు దీనివలన దాదాపుగా 500 కోట్ల నష్టం కంపెనీకి వాటిల్లను ఉంది.నైనీతో పాటు సింగరేణి టెండర్లన్నీ రద్దు చేయాలని, సీబీఐ దర్యాప్తు జరిపించాలనీ ఈశ్వర్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో మెడికల్ బోర్డు, కారుణ్య నియమాకాలు ఎత్తివేసే కుట్ర చేస్తుందన్నారు.గోల్డెన్ హ్యాండ్ షేక్ పేరు మీద చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 20 వేల మందిని డిస్మిస్ పేరిట 10 వేల మందిని తొలగించిందన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు వారసత్వాన్ని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నారన్నారు.తెలంగాణ ఏర్పడినప్పుడు కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒకే దఫాలో 3200 మంది పెండింగ్ డిపాండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు.4 వేల మందిని ఎక్స్‌టర్నల్ లో తెలంగాణకు సంబంధించిన పిల్లలకు 95% మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది.. తర్వాత కారుణ్య నియామకాల పేరిట దాదాపుగా 13 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందనీ పేర్కొన్నారు.తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు 13 వేల మందికి ఉద్యోగాల్లో తీసుకున్నారు దీనిలో అవకతవకలు జరగాయని పేర్కొనడం విడ్డూరమన్నారు.గత 2 సంవత్సరాల కాలంగా విజిలెన్స్ మరియు ఏసీబీ విచారణ జరుగుతుందని పేర్కొంటూ అనారోగ్యంతో ఉన్న ఉద్యోగుల పిల్లలకు మెడికల్ బోర్డుకు పిలవకుండా మెడికల్ బోర్డు నిలిపి వేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం మరియు అధికారులు కలిసి చేస్తున్నారని ఆరోపించారుకాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని కార్మికులను మభ్యపెట్టి కార్మికుల నెత్తిపై భస్మా హస్తం పెట్టారు..ఇప్పటికైనా సింగరేణి కార్మికులందరూ అర్థం చేసుకోవాలి2 వేల మంది కార్మికుల సింగరేణి వ్యాప్తంగా అనారోగ్యంతో గత 10 నెలల సర్వీస్ ఉన్నవారు గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు కొరకు వేచి చూస్తున్నారు.అసలు మెడికల్ బోర్డు నిర్వహిస్తారా.. నిర్వహించరా...? నిర్వహిస్తే ఏ రకంగా ఉంటుందో అని కూడా అర్థం కావట్లేదన్నారు.రెగ్యులర్ మెడికల్ బోర్డు లేక అనేకమంది కార్మికులు దీర్ఘకాలిక రోగాలతో అవస్థలు పడుతున్నారు.ఏసిబి, విజిలెన్స్ ల పేరిట కాలయాపన చేస్తున్నారు సింగరేణి కార్మిక లోకమంతా ఆలోచించాలని సూచించారు.

విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య, ఆర్జీవన్ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్, శ్రీరాంపూర్ ఉపాధ్యక్షుడు బండి రమేష్, చెలకలపల్లి శ్రీనివాస్, పింగిలి సంపత్ రెడ్డి, పాశం శ్రీనివాసరెడ్డి, ఎం రాజేశం, ఐ సత్యం, బొడ్డు రమేష్, సురేందర్, పర్లపల్లి అభిషేక్, అంజయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు ఐలయ్య యాదవ్ , నారాయణదాసు మారుతి, కోడి రాము తదితరులు పాల్గొన్నారు.



## సురక్షిత మాతృత్వం కార్యక్రమం ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్

పెద్దపల్లి,ఏప్రిల్ 08(జనంసాక్షి) :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సురక్షిత మాతృత్వం కార్యక్రమాన్ని ప్రజా పాలన – ప్రజా ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా జిల్లా ఆస్పత్రి లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మాతృ సంరక్షణ ప్రతి కుటుంబం మరియు సమాజానికి అత్యంత ముఖ్యమని తెలిపారు. గర్భిణీ స్త్రీలు గర్భధారణ సమయంలో కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన టీకాలు సమయానికి తీసుకోవాలని సూచించారు. సక్రమమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. అలాగే, గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేయించుకోవడం సురక్షితమని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు. రక్తహీనత (అనీమియా) నివారణకు ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీ స్త్రీ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ఆరోగ్య సిబ్బంది సూచనలు పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ బి శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి వాణిశ్రీ, స్థానిక ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ విజయ్, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ టి రవీందర్, గైనకాలజీ డాక్టర్లు, నర్సింగ్ సూపరింటెంట్ జమున, నర్సులు మరియు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## కాసులపల్లి గ్రామంలో మెడికల్ క్యాంప్

పెద్దపల్లి,ఏప్రిల్ 08 (జనంసాక్షి) :



పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు, బిపి షుగర్, వివిధ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపును సర్పంచ్ గద్దల రాజశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశవేణి హరీష్, వాడు సభ్యులు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధనకు విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మె

పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 08(జనంసాక్షి) :

తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని విద్యుత్ కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం వద్ద బుధవారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్, అన్ మ్యాన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేసి ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, అన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్స్ గా గుర్తించి సంస్థలో విలీనం చేసుకోవాలని, మీటర్ రీడర్స్, పీస్ రేటు కార్మికులకు జీఓ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ సంస్థ స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆందోళనలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి, అన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్, ఆర్టిజన్ కార్మికులు ఎల్లయ్య, దాసరి కోటి, గొపతి తిరుపతి, ఆది కొండల్, జంబోజు భాస్కర్, రాపోలు సురేష్, కె.రఘు, ఎస్.ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.






## మాదిగ శక్తి పట్టణ అధ్యక్షునిగా కుక్క రవి

పెద్దపల్లి,ఏప్రిల్ 08(జనంసాక్షి) :

మాదిగ శక్తి పెద్దపల్లి పట్టణ నూతన కమిటీని బుధవారం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ ప్రకటించారు. అధ్యక్షులుగా కుక్క రవి, ఉపాధ్యక్షులుగా అంతర్గామ్ శ్రీనివాస్, కుక్క మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా ఆర్నకొండ ఈశ్వర్, కార్యదర్శిగా జనగామ శ్రావణ్ కుమార్, ప్రచార కార్యదర్శిగా జోగు ఆశిష్, కోశాధికారిగా బొంకూరి శ్రీధర్ లను నియమించినట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా సురేందర్ సన్ని మాట్లాడుతూ మాదిగలలో అట్టడుగు స్థాయిలో ఉన్న నిజమైన నిరుపేదల పక్షాన నిలబడి, మాదిగ శక్తి సుస్థిర లక్ష్యాలకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకమై రాజ్యాధికారంలో రావలసిన వాటాకొరకు పోరాడవలసిన అవసరం ఉందని నూతన కమిటీకి పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని సీనియర్ మాదిగ నాయకులు బొంకూరి రమేష్, బొంకూరి నర్సయ్య శాలువాతో సన్మానించారు.

## అంగన్వాడీ కేంద్రాలని వినియోగించుకోవాలి - సర్పంచ్ ఏడేళ్లి శ్రీదేవి - శంకరయ్య



పెద్దపల్లి,ఏప్రిల్ 08(జనంసాక్షి) :

అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు , గర్భిణీలు, చిన్నారులకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తుందని వాటిని వినియోగించుకోవాలని కనగర్తి గ్రామ సర్పంచ్ ఏడేళ్లి శ్రీదేవి – శంకరయ్య అన్నారు. బుధవారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో 99 రోజుల ప్రణాళిక లో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి, అన్న ప్రాసన చేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం ద్వారా పోషక విలువలు కలిగి ఉంటాయని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గున్నల రాములు, వార్డు సభ్యులు అంబటి లక్ష్మి నారాయణ, అంగన్వాడీ టీచర్ సుమలత, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొర్రెలు కోళ్ల దొంగతనానికి పాల్పడిన నలుగురు యువకుల అరెస్ట్ - ఎస్సై చంద్రకుమార్


సుల్తానాబాద్,ఏప్రిల్ 08 (జనంసాక్షి) :



కనుకుల గ్రామానికి చెందిన నలుగురు యువకులు జల్సాలకు అలవాటు పడి గత వారం రోజులుగా సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో గొర్రెలు కోళ్ల దొంగతనాలు చేస్తున్నారు. దానిలో భాగంగాతేదీ 31. రాత్రి సమయంలో సుద్దాల గ్రామానికి చెందిన ఒజ్జె రాములు కి సంబంధించిన ఐదు గొర్రెలు అదేవిధంగా 06.న రాత్రి సమయంలో చిన్న బొంకూర్ గ్రామంలో కల్వల లక్ష్మారెడ్డి, మిగతా ముగ్గురు రైతుల దగ్గర దాదాపు 20 కోళ్లు దొంగతనం చేయడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేసిన అనంతరం దర్యాప్తు చేసి కనుకుల గ్రామానికి చెందిన నలుగురు యువకులు సిరిపురం రాకేష్, నూనె అభిలాష్, గరిగంటి రాజుకుమార్ మరియు ఒక మైనర్ అబ్బాయి ను అదుపులోకి తీసుకొని వారిని అరెస్టు చేయడం జరిగింది. వారి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించినటువంటి ఎర్టిగా వెహికల్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సైచంద్రకుమార్ తెలిపారు.

## హెచ్ పివి వాక్సిన్ కిశోర బాలికలు తప్పనిసరిగా వేసుకోవాలి

### డాక్టర్ నిస్సీ క్రిష్టినా




ఎలిగేడు,ఏప్రిల్ 08(జనంసాక్షి) :

ఎలిగేడు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో 14 సంవత్సరాలు నిండిన కిశోర బాలికలు హెచ్ పివి వాక్సిన్ తప్పనిసరిగా వేసుకోవాలని వైద్యురాలు నిస్సీ క్రిష్టినా సూచించారు. 14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా నివారణ కొరకు హెచ్ పివి వాక్సిన్ ను ఈ నెల9 న ఉదయం 10.30 గంటలకు ఎలిగేడు పి హెచ్ సి లో వేయనున్నట్లు డాక్టర్ నిస్సీ క్రిష్టినా తోపాటు సర్పంచ్ ప్రవీణ్ లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఆడపిల్లల భవిష్యతును కాపాడుకోవాలని కోరారు.

## అంతటి అభినవ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ కు ఘన సన్మానం



సుల్తానాబాద్,ఏప్రిల్ 08(జనంసాక్షి) :

మున్సిపాలిటీ యువ నాయకులు అంతటి అభినవ్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా నియామకమైన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయరామరావును శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతటి స్నేహిత్, గోపీచంద్ ,మెంగని సాయికుమార్, అశ్విన్, సిజ్జుబాబు, నిరంజన్, రంజిత్, సాత్విక్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి 4 అవార్డు లు

పెద్దపల్లి,ఏప్రిల్ 08(జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలకు గాను రాష్ట్ర ప్రభుత్వం చేత 4 అవార్డులు రావడంతో పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా మిత్రులకు సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు. తదుపరి ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ తెలంగాణ వైద్య ఆరోగ్య రంగంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి అరుదైన మైలురాయిని చేరుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించే పురస్కారాల్లో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి అత్యధిక అవార్డులను సొంతం చేసుకొని రాష్ట్రంలోనే ఉత్తమ ఆసుపత్రిగా నిలిచింది. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అవార్డు లు పొందిన ఘనత పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి కి దక్కింది. జిల్లా ఆసుపత్రికి 4 అవార్డు లు రావడం గమనార్హం . బెస్ట్ సూపరింటెండెంట్ కేటగిరిలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంటంట్ డాక్టర్ శ్రీధర్ ఆరోగ్యశ్రీ కేసులలో రాష్ట్రంలో ప్రథమ స్థాయిలో నిలిచినందుకు మరో అవార్డు, టీ హబ్ ద్వారా అత్యధిక రక్త పరీక్షలు చేసినందుకు గాను మరో అవార్డు సొంతం కావడంతో ఈ అవార్డులను జిల్లా ఆసుపత్రి సూపరిండెంటంట్ డాక్టర్ కొండా శ్రీధర్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ చేతుల మీదుగా మంగళవారం అందుకోవడం జరిగింది అలాగే రేడియా లజీడిపార్ట్మెంట్ తరపున ఎక్కువ స్కానింగ్స్ చేసినందుకు డాక్టర్ సంధ్యా రాణి అవార్డు అందుకోనున్నారు. జిల్లా ఆసుపత్రికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు దక్కడం పట్ల జిల్లాలోని అందులో ఆర్తో పెడిక్ సర్జరీలు 780 , జనరల్ సర్జరీలు 1020,కంటి విభాగము సర్జరీలు 2520,చెవి, ముక్కు ఒ గొంతు సర్జరీలు 360, డెంటల్ సర్జరీలు 4800,మొత్తం డెలివరీలు 2400,ఫిజియోథెరపీ 9600,ల్యాబ్ పరీక్షలు 3,60,000, అల్ట్రా సౌండ్ స్కాన్లు 25200,ఇ సి జి 9600,2 డి ఎకో 3060, ఎ రే 24,000,టిప్పు స్కానింగ్ 1800,ఆరోగ్య శ్రీ సేవలు 3000 మరియు సూపర్ స్పెషాలిటీ సేవలు ఆర్తో స్కోపిక్ 4,ల్యాప్రోస్కోపిక్ గాల్ బ్లాడర్ / అప్పెండిక్స్ శస్త్రచికిత్సలు 40,యూరాలజీ శస్త్రచికిత్సలు 6,రూట్ కెనాల్ చికిత్సలు 130,నవజాత శిశువుల ఫొటోషిప్ 50,కళ్లకు లేజర్ చికిత్స 200,డయాలిసిస్ సేవలు 5400 మరియు ఇప్పటి వరకు 800 మందికి పైగా పుట్టిన పిల్లలకు నవ జాతి శిశు కేంద్రం ద్వార చికిత్స అందించాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా చిన్నారులకు, గర్భిణీలకు పౌష్టిహారం అందించాలి

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా..

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 08 (జనంసాక్షి):** అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గర్భిణీలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందజేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహారంలో ఎటువంటి అక్రమాలు చోటు చేసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నూతన యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. యాప్ లో పూర్తి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. అంగన్వాడీ టీచర్ల సౌకర్యార్థం ప్రభుత్వం స్మార్ట్ ఫోన్ లను అందజేయడం అభినందనీయమని




పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు అంగన్వాడీ కేంద్రాల్లో అందజేసే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. గర్భిణీలు అంగ న్వాడి కేంద్రాల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని పద్మ,సిడిపిఓ సౌందర్య, బిజెపి కార్పొరేటర్లు జ్యోతి మురళి,బంటు ప్రీతి ప్రవీ ణ్, ఇల్లెందుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించి.. ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే యూత్ ఫోర్ జాబ్స్ ఫౌండేషన్ లక్ష్యం..

**గన్నేరువరం, ఏప్రిల్ 08 (జనంసాక్షి):** దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించి.. ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే యూత్ ఫోర్ జాబ్స్ ఫౌండేషన్ లక్ష్యంగా పనిచేస్తుందని యూత్ ఫోర్ ఫౌండేషన్ తెలంగాణ అసిస్టెంట్ మేనేజర్ మాగాని రాజమౌళి పేర్కొన్నారు. బుధవారం గన్నేరువరం మండల కేంద్రంలోని యూత్ ఫోర్ ఫౌండేషన్ ఉచిత శిక్షణ సెంటర్ లో దివ్యాంగులకు స్వయం ఉపాధి పెంపొందినందుకు యూత్ ఫోర్ జాబ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ కోర్సులలో రెండు నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న దివ్యాంగులకు కుట్టు మిషన్, జిరాక్స్ మిషన్, వెజిటేబుల్, ఎలక్ట్రిషన్,ప్లంబింగ్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాగాని రాజమౌళి మాట్లాడుతూ..కరీంనగర్ జిల్లాలోని ఎనమిది మండలాలలో దివ్యాంగులకు ఉచితంగా కిట్లను పంపిణీ చేశామన్నారు. దివ్యాంగులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా వారికి ప్రత్యేక శిక్షణను అందించి, స్వయం ఉపాధి కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8 మండలాల ఇంచార్జ్ లు మోరే కృష్ణ, దొడ్డే రాజు,కోఆర్డినేటర్ పాశం ఎల్లయ్య, ట్రైనర్ శివరాత్రి శారద, దివ్యాంగుల పాల్గొన్నారు.



# పోచారం గ్రామ అంబేద్కర్ నూతన సంఘం ఎన్నిక

**ఎడపల్లి, ఏప్రిల్ 8 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో సర్పంచ్ నిరడి జ్యోతి రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం నూతన అంబేద్కర్ సంఘంను ఎన్నుకున్నారు. ఈ మేరకు అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా తాడెం నవీన్, కోశాధికారిగా మరాఠీ జర్రు, సభ్యులుగా కట్టసాయికుమార్, కోల సాయిలు, తాడేం బాబు, బెజ్జంకి శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొని అంబేద్కర్ జయంతి నాడు చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి

## జాగృతి నాయకుడు కూర సురేష్

**గంభీరావుపేట ఏప్రిల్ 08 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని లక్ష్మీపూర్ తండా. నాగంపేట దమ్మన్నపేట తో పాటు పలు గ్రామాలలో రైతులు కోత కోసి ధాన్యం 15 రోజులుగా ఆరబెట్టుకుంటున్నారు. ధాన్యం ఆరబెట్టుకుంటుకొన్న కళ్ళల్లో ధాన్యాన్ని జాగృతి నాయకులు కూర సురేష్ సందర్శించి రైతులతో మాట్లాడారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలతో పాటు లక్ష్మీపూర్ తండా . నాగంపేట దమ్మన్నపేట తో పాటు అనేక గ్రామాలలో రైతులు ముందస్తు సాగు చేసుకుని వరి కోతలు కోసి దాన్యమును కొనుగోలు కేంద్రాలలోకి తీసుకువచ్చి ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అకాల వర్షాలు కురిస్తే రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారని జిల్లా మండల అధికారులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ పరిశీలనలో రైతులు. పాల్గొన్నారు.



# నాగారంలో అంగరంగ వైభవంగా బొడ్రాయి ప్రతిష్టాపన

**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామంలో శ్రీదేవి, భూదేవి సహిత బొడ్రాయి, గ్రామ దేవతల ప్రతిష్ఠాపన మహోత్సవము, పోచమ్మ కొలుపు ఉత్సవాలు గత మూడు రోజులుగా ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారము ఉ.10.15 ని.లకు మిధున లఘ్న సుముహూర్తమున వేద పండితుల వేద మంత్రోత్సవాలు, ప్రత్యేక పూజలు, హోమాల మధ్య శ్రీదేవి భూదేవి సహిత బొడ్రాయి గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. అనంతరం భక్తులకు గ్రామ ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నాగారం మాజీ సర్పంచ్ జంగిలి కొమురయ్య వారి తనయుడు ఎస్సై జంగిలి అంజి కుటుంబ సభ్యులు గ్రామ దేవతల విగ్రహాలను సొంత ఖర్చులతో చేయించారు. బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజామున వరకుపోచమ్మ కొలుపు ఉత్సవాలు, అనంతరం జంతుబలితో ఈ ఉత్సవాలు ముగియనున్నాయి. గ్రామ ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు గ్రామ ప్రజలకు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ బొడ్రాయి ఉత్సవాల్లో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, సిద్ధిపల్లె సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, పెంచికల్ పేట్ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ తదితరులు పాల్గొని గ్రామ దేవతలను దర్శించుకున్నారు. వీరికి గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్, ఉప సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



# మండల స్థాయి బాల మేధ క్విజ్ పోటి

**కథలాపూర్, ఏప్రిల్ 7(జనంసాక్షి )** కథలాపూర్ మండల కేంద్రంలోని బుధవారం రోజున ఎం ఈ ఓ శ్రీ లోకిని శ్రీనివాస్ సార్ ఆధ్వర్యంలో మరియు లయన్స్ క్లబ్ కథలపూర్ వారి సహకారంతో మండల స్థాయి బాల మేధ క్విజ్ పోటీ నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలో మొత్తం 9 పాఠశాలలు పాల్గొన్నాయి. ప్రథమ బహుమతి సంయుక్తంగా ఎంపీపీఎస్ బీసీ కాలనీ బొమ్మేన మరియు ఎంపీపీఎస్ అంబారిపేట పాఠశాలలు గెలుపొందారు. ద్వితీయ బహుమతి సంయుక్తంగా ఎంపీపీఎస్ ఊటపెల్లి, మరియు బొమ్మేన ఎం పి యు పి ఎస్ పోసానిపెట్ గెలుపొందారు. తృతీయ బహుమతి ఎంపీపీఎస్ తుర్తి పాఠశాల గెలుపొందారు. ఇట్టి కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ అంబారిపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిసాన్ రావు, జడ్పిహెచ్ఎస్ చింతకుంట హెచ్ ఏం.రవి, జడ్పిహెచ్ఎస్ తకల్లపెల్లి హెచ్ ఏం లక్ష్మీ నర్సయ్య, మరియు జెడ్ పి హెచ్ ఎస్ తండ్రియాల్ హెచ్ ఏం స్వామి, జెడ్ పి హెచ్ ఎస్ కథలపూర్ ఉపాధ్యాయులు వెంకటేశం మరియు లయన్స్ క్లబ్ కథలపూర్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,సెక్రటరీ పిడుగు ప్రతాప్ రెడ్డి, ప్రసాద్, సంతోస్ పాల్గొన్నారు, అలాగే ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,పరమేశ్వర్,కృష్ణ రావు , సాయి రెడ్డి, రమేష్ , విజయ్ ,గుండేటి రవి, కరుణాకర్, యాదగిరి, సురేందర్ పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టెలు అందజేత

## టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 8 (జనంసాక్షి)** కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని రాజంపేట గ్రామానికి చెందిన తలమడ్ల పోచయ్య, మనమ్మ,నవ్య ధరణి ఇంట్లో పరిస్థితి బాగాలేనందున పెళ్లికూతురి తల్లి మరియు,కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టెలు స్వయంగా రాజంపేట మండల కేంద్రంలోని పెళ్లిలో వచ్చి పుస్తె మట్టలు అందజేశారు, కార్యక్రమంలో, రాజంపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరన్న పటేల్, మున్సిపల్ కౌన్సిలర్లు, గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు,జూలూరి సుధాకర్,సలీం,జమీల్, చేవెళ్ల రాజు,పిడుగు సాయి బాబు,భూపతి,బల్ల శ్రీనివాస్,కర్ణాకర్,పండు శ్రీకాంత్,ఆకాష్,ఉన్నారు.

